

# వేడివెన్నెల

యలమర్తి అనూరాధ

**లంచ్ అవర్ అవటంతో లాయర్లంతా కాంటీన్‌వైపు నడక సాగించారు.**

**'వెన్నెల' మాత్రం తనకు చిన్న పని ఉంది చేసుకు వస్తానని తోటి లాయరు 'ప్రజ్ఞ'కి తన వస్తువులన్నీ అప్పగించింది.**

***"సరే! తొందరగా వచ్చెసెయ్యహోయ్. నీకోసం వెయిట్ చేస్తుంటాం" అనటంతో "వద్దు! వద్దు! నాకు చాలా ఆలస్యమవుతుంది. మీరు భోంచేసెయ్యండి" అంటూనే పరుగులాంటి నడకతో కోర్టు బయటకు వచ్చింది.***

బయట బారులు తీర్చిన రిక్షావాళ్ళు. అయినా ఎక్కటానికి తనకి ప్రాప్తం లేదు. తన పర్సులో ఎంత డబ్బు ఉండాల్సింది నిర్ణయించేది భర్త 'సంగ్రామ్'. వాటి లెక్కలు చూసేది అతని తల్లి అంటే తన అత్తగారు సూర్యావతి. "ఏం! రెండు బస్సులు మారి వెళితే అరిగిపోతావా, కరిగిపోతావా. దానికోసం డబుల్ ఛార్జీ పెట్టి రిక్షా ఎక్కుతావా?" అంటూ ఆమె చూసే చూపు సూర్యకిరణం కంటే వేడిగా తగులుతుంది. ఒక్కసారి ఉసూరుమనిపించింది. ఎండ దంచి పారేస్తోంది. ఈ మానవులకు ఎలాగూ తనమీద జాలి లేదు. కనీసం సూర్యుడైనా తన బాధ గ్రహించి మబ్బుల్లోకి వెళితే ఎంత బాగుంటుంది? ఆశగా పైకి చూసింది. మబ్బులు కమ్మటం మాట అటుంచి మరింత గట్టిగా కిరణాలు గుచ్చుకున్నాయి కోమలమైన ఆమె ముఖాన్ని. 'అబ్బా!' అనుకొని చేతిలో పర్సును ముఖానికి అడ్డంగా పెట్టుకొని నడక సాగించింది. నాలుగడుగుల దూరంలో ఉండగానే ఒక బస్సు వెళ్ళిపోయింది. పరుగెట్టి వెళ్ళినా అందేదేమో! అందరూ దిగేలోపు తను వెళ్ళి ఎక్కవచ్చులే అనుకొంది. ఇంతలో ఇలా జరిగింది. మళ్ళీ బస్సు ఎప్పుడు వస్తుందో ఏమో. అంతవరకూ వేచి ఉండక తప్పదు. ఆ ఎండ వేడిమిని భరించటమే కష్టంగా ఉంది. వెంటనే భర్త గుర్తుకు వచ్చాడు. "భరించేవాడు భర్త' అంటారు కానీ ఈ కాలంలో భార్యలే భర్తలను భరిస్తున్నారని చెప్పాలి. లంచ్ అవర్‌లో తను వెళ్ళి సందీప్ స్కూలు ఫీజు కట్టి రాకూడదూ! ఉహుఁ! వాళ్ళు రాత్రి నిద్రపోయే వరకూ యంత్రంలా తను పనులు చేస్తూనే ఉండాలి. వాళ్ళు మాత్రం ఆనందంగా వాళ్ళకి కావల్సినట్లు ఉంటారు. ఇంట్లో అందరూ అందరే! అరె! తన వయసుదేనే తన ఆడపడుచు. వదిన ఒక్కతే చేసుకుంటోంది. తను కూడా సహాయపడితే బాగుంటుందే అని ఒక్కక్షణం కూడా ఆలోచించదు లీల. తనూ అలా పుట్టింట పెరిగి వచ్చినదేకదా! ఒకవేళ ఆ అమ్మాయి చేస్తానన్నా అత్తగారు ఒప్పుకోరు. వీళ్ళంతా ఒక ఎత్తు అయితే... తన కొడుకు... పేరుకు కన్న కొడుకు. వాడికి కూడా నా మీద కాస్తంత జాలిలేదే! 'యధారాజా తథాప్రజా' అని ఊరికే అన్నారూ! ఆ సంసారంలో పెరిగే వాడికి అవే తండ్రి బుద్ధులు. అంత చిన్నవాడయి నా అథారిటీ చెలాయిస్తాడు. 'అమ్మా! పెన్సిల్ ఎక్కడుంది. తెచ్చిపెట్టవా' అని అడగడు. "మమ్మీ! నా పెన్సిల్ తెచ్చివ్వు' అంటాడు. ఏదో పనిలో ఉండి వెళ్ళకపోతే 'వెన్నెలా ఎక్కడున్నావ్! ఇలా రా!' అంటాడు. అదేదో పెద్ద జోక్ అయినట్లు వాళ్ళంతా కూర్చుని నవ్వుతుంటే పసిపిల్లవాడిపైన, పాడైపోతున్న వాడి వైనం మీద పైకి జాలి, లోపల కోపం వస్తుంది. తనంటే ఆప్యాయత లేని, లెక్కచెయ్యని కొడుకు ఫీజు కట్టడానికి ఇంత ఎండవేడి తను భరించాలి. ఏమిటీ న్యాయం? ఈ ప్రశ్న ఉదయం లేచిన దగ్గర నుంచీ కంటిమీద కునుకు పడేవరకూ ఎన్నిసార్లు తన మనసు తనని అడుగుతుందో? అదే ప్రశ్న ధైర్యంగా తనవారందరిని అడగలేనప్పుడు సమాధానం చెప్పడం కూడా వేస్ట్ అని మౌనం వహిస్తూ ఉంటుంది. కానీ అది మాత్రం తనను అలా ఎందుకు చెయ్యవ్, ఇలా ఎందుకు ఉండవ్ అంటూ అనుక్షణం వెంటాడి వేధిస్తూనే ఉంటుంది.

హారన్ కొట్టుకుంటూ బస్సు వచ్చి ఆగింది. 'బతుకు జీవుడా' నాకు రవ్వంత రెస్ట్ ఇచ్చే సీట్‌ని ప్రసాదించు అనుకుంటూ ఎక్కితే ఒక్క సీటూ ఖాళీగా లేదు.

"పోనీలే! బయట వేడి నుంచీ తప్పించుకున్నాననుకున్నాను."

"హుఁ! పిచ్చి వెన్నెలా! ఈవేడికన్నా భయంకర

మైన జీవితపు వేడిని భరిస్తున్నావ్? నీకు ఇదొక లెక్కా!" అంటూ వెక్కిరించింది మనసు.

"నిజమే" అనుకొనేంతలో మరో అస్త్రం- "పేరుకే వెన్నెల. ఏనాడయినా పెళ్ళయ్యాక వెన్నెలను చూసావా? అనుభవించావా? వంటింట్లో అర్ధరాత్రి వరకూ మగ్గిపోతే, నీకు వెన్నెలెలా ఉంటుందో ఏం తెలుస్తుంది. వేడి సెగలు తప్ప!"


అది చెప్పేవన్నీ పచ్చి నిజాలు. కాదని ఎలా అనగలను. కామ్‌గా దాని వాగుడు వినటం తప్ప.

డ్రైవర్ సడన్ బ్రేక్ వెయ్యటంతో తూలివడబోయి పక్కనే ఉన్న రాడ్‌ను ఆసరాగా తీసుకొని నిలబడ్డాను.

"టిక్కెట్! టిక్కెట్" లేడీ కండక్టర్ ఖాకీ కోటుతో ప్రత్యక్షం.

చిల్లర తీసి ఆమె చేతిలో పెడుతూ ఈ ఎండకి తోడు వాళ్ళకా మందపాటి కోటు ఒకటి. అది చూడటానికి బాగుంటుంది కానీ వాళ్ళకి ఎంత

***సంపాదన బాగానే ఉన్నా సముద్రంలో ఎంత నీరున్నా తాగటానికి పనికిరాదన్నట్లు నా చేతిలో వున్న ప్రతి పైసా నాది కాదు. కోర్టులో కేసు గెలిపించటానికి కోర్టు గోడలు కూడా దద్దరిల్లిపోయేట్లు మాట్లాడే నేను మా ఇంట్లోకి అడుగు పెడితే మూగదాన్నే. ఒంటరిదాన్నే. ఆ ఇంట్లో ఎవరితో నేను మనసు విప్పి మాట్లాడలేను. అందరి పనులకీ నేను కావాలి. కానీ నా గురించి ఆలోచించేవారు ఒక్కరూ లేరు.***



ఇబ్బంది?"

"నీకు నువ్వు న్యాయం చేసుకోలేవు. ఎదుటివారి గురించి ఎంత ఆలోచన?" ఆ ఆలోచన వల్లేకదా తను ఇంత ఇబ్బంది పడుతోంది.. లాయరవ్వాలని, ఫీజులిచ్చుకోలేని నిరుపేదల పాలిట తను ఒక వరం కావాలని కాదూ తన ఆశయం. కాదూ కూడదని ఎదురుతిరిగితే "నువ్వు కాలు బయట పెట్టడానికి వీలులేదనటానికి" కూడా వెనుకాడని మనుషుల్లాంటి మృగాల మధ్య కదూ తను బతుకుతోంది! ఇంకా నయం, మృగాలకు కూడా దయ ఉంటుంది. వీరి డిక్షనరీలో దయ అనే పదం మటుమాయం.

లేడీ కండక్టర్ ఒక రౌండ్ వెనక్కి వెళ్ళి మళ్ళీ ముందుకు వస్తోంది.

ఇలా ఆమె రోజుకి ఎన్నిసార్లు ఈ బస్సులో తిరుగుతుందో? ఎంత అలిసిపోతుందో? అయినా ఇంటికి వెళ్ళగానే మళ్ళీ పనులు. ఇన్ని పనులు ముగించుకున్నా మరో పని. రాత్రి పని. తప్పని పని. ఇష్టం ఉన్నా లేకున్నా... ఓపిక ఉన్నా లేకపోయినా ఏమిటో ఈ ఆడజీవితాలు? అయినా పెదాల మీద నవ్వు సడలనివ్వని ఈ స్త్రీలు ఎంత సహనశీలురు?

తన బస్టాప్ రావడంతో దిగిపోయింది.

మళ్ళీ పావుగంట ఎదురు చూసాక కానీ తను ఎక్కవల్సిన బస్సు రాలేదు. తన జీవితం ఇలా ఎదురుచూడటంతోనే తెల్లారిపోతుందేమో!

రోడ్డు మీద ఒక ఎద్దు తన పక్కగా వెళుతుండటంతో భయంతో పక్కకు జరిగింది. ఏమిటో పొలాలలోనూ, ఇళ్ళలోనూ ఉండవలసినవి ఇలా రోడ్డున పడ్డాయి.

"నీకు లాగే! ఏదో సాధించాం అంటూ ఆడవాళ్ళంతా హాయిగా ఇంట్లో కూర్చుని వంట చేసుకోక బయటకు పరుగెట్టటంలా! ఏంటంట సాధించింది! ఇంటా బయటా కూడా చాకిరీ! ఇద్దరూ కలిసి ఇద్దరు ఎవరు అనకు... ఆడమగ కలిసి పనులు పంచుకుంటే అదీ అందం"

హుఁ! ఆ ఆనందం ఈ జన్మకి ఉందా? డౌటే"

తనకే మాత్రం సంతోషాన్నివ్వని ఈ సంసారం కోసం తను పాకులాడటం దేనికి? వదిలేస్తే!"

వెంటనే తల్లి జ్ఞానశ్రీ ప్రత్యక్షమయింది ఆలోచనల తెరపై. ఆ ఆలోచనే రానీకు. కన్యగా స్త్రీ జీవితం అరభాగం అయితే పెళ్ళి చేసుకొని సంసారం చేయటంలో మిగిలిన అరభాగం కలిసి సంపూర్ణమై జీవితానికి అర్థం, పరమార్థం వస్తుంది. ఎప్పుడూ ఈ విషయాన్ని మరిచిపోకు అంటూ రోజూ దేముని ముందు చదివే దండకం తనకు వినిపిస్తూనే ఉండేది. ఎక్కడ కూడా ఆ ఆనవాయితీ తప్పనివ్వలేదు! "ఆలోచనల రైలు బండిని పట్టాల మీద నుంచి గాడి తప్పించకు. అగాథాలలోకి జారిపోతావ్!" అని హెచ్చరిస్తూ తండ్రి బ్రహ్మాజీ.

"వీళ్ళ సలహాలు వింటూ ఉంటే బస్సు మిస్సయ్‌పోతావ్! చూసుకో! కా[illegible]! బస్సు వస్తోంది" అంటూ అంతరంగం హ[illegible] చెయ్యబట్టి కదూ ఈ బస్సులోనయినా పడగలిగింది.

ఈసారి సీటు దొరికింది. "హమ్మయ్య! అనుకున్నా!

ఇలా సీటులో సర్దుకున్నానో లేదో ఆలోచనలు ముసరటం ప్రారంభించాయి. ఈమధ్య ఊరి అవతల విశాలమైన ప్రదేశంలో కాన్వెంట్స్ కట్టడం, వేలకు వేలు డొనేషన్స్ కట్టించుకోవటం పరిపాటయిపోయింది. అన్నేసి డబ్బులు పోస్తే కానీ చదువురాదా? చదువుకుంటున్నామా? చదువుకొంటున్నామా?" ఈమధ్య అందరి మధ్యా ఇవే ప్రశ్నలు. మనుషుల్లో సంస్కారం లేని ఈ చదువులెందుకు? మా అబ్బాయి మంచి స్కూలులో చదవాలి. మంచి స్కూలు అంటే ఎక్కువ డొనేషన్ కట్టే స్కూలు. అది ఈనాటి మంచి స్కూలుకు డెఫినిషన్. మనదేశంలో ఇప్పుడు కలెక్టర్‌లుగా పనిచేసే వాళ్ళందరూ ఒకప్పుడు గవర్నమెంట్ బడిలో చదివిన వాళ్ళు కాదూ! డబ్బు లెక్కవై ఎండమావులు వెంట పరుగు పెట్టడమే ఈ స్కూల్స్‌లో చదివించడమంటే!

పక్కసీటులో ఇద్దరు ఆడవాళ్ళు గలగలా మాట్లాడుకుంటున్నారు. బస్సులో జనం ఉన్నారన్న సంగతి కూడా పట్టించుకోవటంలేదు.

"ఏమే! కన్యా! ఇలా జీవితాంతం కన్యగానే ఉండిపోతావా?" అడుగుతోందోమ్మాయి.

"ఏం డౌటా! పెళ్ళి చేసుకొని అత్తగారింట్లో అందరికీ చాకిరీ చేస్తూ, మొగుడిగారి మాటలకు అడుగులొత్తుతూ, ఇంకా అది చాలనట్లు డబ్బు సంపాదించే మెషిన్‌లా అక్కడ పడి ఉండే కన్నా గాలిలో తిరిగే పక్షిలా, స్వేచ్ఛగా ఇలా ఉండటమే నాకిష్టం. నన్నా రొంపిలోకి లాగకు." ఖచ్చితంగా చెప్పిందామె.

"అందరూ అలా ఉంటారని ఎందుకనుకుంటావ్!" అవతల అమ్మాయి ప్రశ్న!

"ఎందుకంటే లోకంలో ఎక్కువ మంది అలాంటి వారే కాబట్టి. మీ అన్నయ్యనే ఉదాహరణగా తీసుకో! డబ్బు కావాలని మీ వదినతో ఉద్యోగం చేయిస్తున్నాడు. ఇద్దరూ కష్టపడుతున్నాం. వంటపని, ఇంటిపని షేర్ చేసుకుందాం అనుకుంటాడా! లేదు! ఆవిడ పనిచేసే రూట్ తనదీ ఒకటే అయినా ఆవిడను రెండు బస్సులు మారైనా వెళ్ళమంటాడు కానీ వెంట తీసుకెళ్ళడు. ఇందులో రహస్యం నీకు తెలుసా! బస్టాప్‌లో కనిపించే అమ్మాయిలకు లిఫ్ట్ ఇవ్వటానికి వాళ్ళు ఏ బ్రేక్ వేసినప్పుడో మీద పడితే ఉక్కిరిబిక్కిరవటానికి". ఇక వాళ్ళ మాటలు నా చెవిన పడలేదు.

కోర్టుకవతలే ఆఫీసు ఉన్నా, ఒకే టైమ్ అయినా తనను తీసుకువెళ్ళనన్న భర్త చేసే పనికూడా ఇదేనా! సంగ్రామ్ గురించి మనసులో సంగ్రామం ప్రారంభమయింది.

ఇక మనసు మనసులో లేదు.

ఊరి చివరకు రావటంతో గాలి రవ్వంత చల్లగా తగులుతున్నా మనసు వేడెక్కి ఉండటంతో అదేమీ ఆనలేదు.

ఎన్నికష్టాలనో ఎదుర్కొంటున్న ఆమెకు ఈ ఊహ భరించటం తన వల్ల కాలేదు. ఎలా బస్సు

దిగిందో, ఎలా ఫీజు కట్టిందో, ఎలా మళ్ళీ కోర్టుకు హాజరయ్యిందో ఆమెకే తెలియదు. అంతా యాంత్రికంగా జరిగిపోయింది.

ఈవినింగ్ సెక్షన్ అయిపోయాక బయటికి వస్తూ ప్రజ్ఞతో అంది "నీతో అర్జంట్‌గా మాట్లాడాలి. కాసేపు టైమ్ స్పేర్ చేయగలవా అని"

"శ్రీనాథ్ కాంప్‌కి వెళ్ళారు. ఇంటికి ఎప్పుడు వెళ్ళినా ఫరవాలేదు. ఎక్కడికి వెళదాం?"

"ఎక్కడికయినా సరే కాస్త ప్రశాంతంగా ఉంటే చాలు"

"అయితే నెహ్రూ పార్క్‌కి వెళ్దాం. అక్కడయితే ఎక్కువ జనం ఉండరు" అంది ప్రజ్ఞ.

అలా ఇద్దరూ నడుచుకుంటూ వెళ్ళి పార్కులోని సిమ్మెంట్ బెంచీ మీద కూర్చున్నారు.

"ఇక ప్రారంభించు" అంది ప్రజ్ఞ.

"ప్రజ్ఞా! ఇన్నాళ్ళూ మీ అన్యోన్య దాంపత్యం గురించీ, నీ భర్త నిన్ను ఎంత బాగా చూసుకుంటున్నది నువ్వు చెబుతుంటే ఆనందించేదాన్ని. మీ ఇద్దరూ కలిసి పనులన్నీ పంచుకుంటారని తెలిసి నాకు ఆ సంతోషం దక్కకపోయినా నా ప్రాణస్నేహితురాలు సుఖపడుతోంది అదే పదివేలు అనుకొనేదాన్ని. కానీఈరోజు నేను అనుభవిస్తున్న జీవితం నువ్వు విని, నాకో మంచి పరిష్కారాన్ని సూచించాలి. "నీకు తెలును పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నేను పట్టిన కేసు ఏనాడూ ఫెయిలవ్వలేదు. సంపాదన బాగానే ఉన్నా సముద్రంలో ఎంత నీరున్నా తాగటానికి పనికిరాదన్నట్లు నా చేతిలో వున్న ప్రతి పైసా నాది కాదు. కోర్టులో కేసు గెలిపించటానికి కోర్టు గోడలు కూడా దద్దరిల్లిపోయేట్లు మాట్లాడే నేను మా ఇంట్లోకి అడుగు పెడితే మూగదాన్నే. ఒంటరిదాన్నే. ఆ ఇంట్లో ఎవరితో నేను మనసు విప్పి మాట్లాడలేను. అందరి పనులకీ నేను కావాలి. కానీ నా గురించి ఆలోచించేవారు ఒక్కరూ లేరు. ఎంతో అసంతృప్తి సాలెగూడులా నా గుండెలో గూడుకట్టుకున్నా సహిస్తూనే వచ్చాను. కారణం అనాదిగా వస్తున్న మన ఆచార, సంప్రదాయాలను గౌరవించాలనే చిన్న కట్టడి చేసుకోవటం వల్లనే. కానీ ఈరోజు నా అంతరంగం కట్టలు తెంచుకొని ఉప్పెనలా ఉరుకుతున్న ప్రవాహంలా ఉంది. దీనికి ఆనకట్ట వెయ్యటం నాతరం కావటంలేదు. ఏదో చెయ్యాలని నా మనసు ఒత్తిడి చేస్తోంది అంటూ తన కుటుంబ సభ్యులందరి ప్రవర్తనలను క్లుప్తంగా చెప్పింది. ఇప్పుడు చెప్పు ఈ పరిస్థితుల్లో నన్నేం చేయమంటావో?"

ప్రజ్ఞ ఒక్క నిముషం ఆలోచిస్తూ అక్కడే జారే బల్ల ఆడుకుంటున్న పిల్లల్ని చూసింది.

"నేను చెప్పినట్లు చేస్తావా? ధైర్యం ఉందా?" అంది ఉన్నట్టుండి.

"ఊఁ! చెప్పు! తాడు తెగేంత దాకా వ్యవహారాన్ని తెచ్చింది వాళ్ళు. సంసారజీవితంలో అసంతృప్తిని సర్దుకుపోతున్నానంటే ఈమధ్య అన్యాయం వైపు కేసులు వాదించు కాసులు పడతాయని మొదలెట్టారు. అదే జరిగితే నా ఆశయాలు మట్టిలో కలిసిపోతాయి. ఈలోపే కళ్ళు తెరవటం మంచిది. సో.. నేను రెడీ"

అయితే పేపరు, పెన్ను ఉంటే బయటకు తియ్యి, నేను చెప్పినట్లు రాయి" అంది ప్రజ్ఞ.


పర్సులోంచి పేపరు, పెన్ను తీసుకొని రాయటానికి రెడీ అయింది వెన్నెల.

ప్రజ్ఞ చెప్పటం ప్రారంభించింది.

** ** **

నా ప్రియమైన కుటుంబ సభ్యులందరికీ,

వెన్నెల రాయునది. చాలాకాలంగా మీకందరికీ అనుకూలంగా ఉన్న నేను ఇప్పుడు కొన్ని డిమాండ్స్ చేస్తున్నాను. కోడలిగా నాకా హక్కు ఉంది. వాటికి ఇష్టమయితే నేను కోడలిగా కంటిన్యూ అవుతాను. లేదంటే మీకెవ్వరికీ ఏమీ కాని దానిలా ఉమెన్స్ హాస్టల్‌లో చేరి నాబతుకు నేను చూసుకుంటాను.



**ఇక నా డిమాండ్స్:**

1. ఎవరి పనులు వాళ్ళే చేసుకోవాలి. ఒకరి మీద ఆధారపడకూడదు.
2. పనులతోపాటు అందరూ ప్రేమను పంచుకోవాలి.
3. ఉద్యోగం చేస్తున్నాను కాబట్టి వంట డ్యూటీ ఇంట్లో ఉన్నవాళ్ళే చూసుకోవాలి. నేను పైపై సహాయం మాత్రమే చేస్తాను. బట్టలు ఉతకటానికి చాకలిని పెట్టాలి.

***ఎంతో అసంతృప్తి సాలెగూడులా నా గుండెలో గూడుకట్టుకున్నా సహిస్తూనే వచ్చాను. కారణం అనాదిగా వస్తున్న మన ఆచార, సంప్రదాయాలను గౌరవించాలనే చిన్న కట్టడి చేసుకోవటం వల్లనే. కానీ ఈరోజు నా అంతరంగం కట్టలు తెంచుకొని ఉప్పెనలా ఉరుకుతున్న ప్రవాహంలా ఉంది.***

4. నా భర్త నన్ను రోజూ పొద్దున కోర్టు దగ్గర దింపి మళ్ళీ సాయంత్రం తీసుకురావాలి.
5. నా బాబు మీద, వాడి పెంపకంలో నాకెవరూ అడ్డురాకూడదు.
6. నా సంపాదనను నేను ఖర్చు పెట్టుకొనే స్వాతంత్ర్యం నాకుండాలి.
7. నా వృత్తి విషయంలో ఎవరి జోక్యం ఉండరాదు. చివరకు నా భాగస్వామికయినా సరే!
8. పనిమనిషిని కుదుర్చుకున్నాకే నేనా ఇంట్లో అడుగుపెడతాను.
9. నాకు హక్కులూ, అధికారాలు అక్కర్లేదు. భార్యగా నా భర్త నన్ను గౌరవిస్తే చాలు.
10. వీటన్నిటికీ ఇష్టమయితే నా స్నేహితురాలు ప్రజ్ఞ దగ్గరకు వచ్చి నన్ను తీసుకు వెళ్ళగలరు. లేదంటే మీకందరికీ ఇదే నా వీడ్కోలు.

**ఇప్పటికీ మీ కోడలు**
**వెన్నెల**

** ** **

"ఇంక పెన్ను మూసెయ్!" అన్న ప్రజ్ఞతో అనుమానంగా చూస్తూ "వాళ్ళు ఒప్పుకోరు సరికదా ఈ కాగితాన్ని కసిగా చిన్నచిన్న ముక్కలు చేసి డస్ట్‌బిన్‌లో వేస్తారు. ఆ ఇంట్లో నాకున్న వాల్యూ అంతే!" నిరాశ, నిస్పృహలు కూడిన గొంతుకతో అంది వెన్నెల.

"నువ్వు డస్ట్‌బిన్‌వో, తులసిమొక్కవో వాళ్ళే తేలుస్తారు చూద్దువుగానీ. ఆ విషయం నాకు వదిలెయ్. ఈ ప్రజ్ఞ చేతిలో పడ్డ ప్రతి సమస్య ఇట్టే వీడిపోతుంది. అర్జంట్‌గా మనంచెయ్యాల్సిన పని బజారుకివెళ్ళి రెండు పెట్టీకోట్స్, రెండు నీ సైజు రెడీమేట్ జాకెట్స్ తీసుకుంటే మిగతావన్నీ నా వాటితో అడ్జస్ట్ అయిపోవచ్చు. ఇటునుంచీ ఇటే మా ఇంటికి తీసుకువెళ్ళిపోతాను. తరువాత నువ్వు రాసిన ఈ కవర్ మీ ఇంటికి చేరుతుంది. ఆ తరువాత కథ భవిష్యత్ తెరమీద చూపబడును" అంది నాటక ఫక్కీలో.

ఆమె నవ్విన నవ్వు పార్కులో ఆడుకుంటున్న పిల్లల అరుపులలో కలిసిపోయింది. కాసేపటికి వారు షాపింగ్ చేసుకొని, తెలిసినతనితో కవరు పంపి ప్రజ్ఞ ఇంటికి చేరారు.

** ** **

రాత్రి పదిగంటలయింది. వెన్నెల పాలనురగలాంటి తెల్లని చీరను చుట్టబెట్టుకున్న భూదేవిని తలపిస్తోంది. ఇద్దరూ రెండు మంచాలు వెన్నెలలో వేసుకున్నారు. మంచం మీద పడుకుంటూ 'ప్రజ్ఞా! ఎన్నాళ్ళయిందే ఇంత వెన్నెలను కళ్ళారా జూసి. ఈ అనుభూతిని కలకాలం గుర్తుపెట్టుకుంటానే" అంది మనస్ఫూర్తిగా.

అంతలో కాలింగ్ బెల్ మోగింది.

"మీ ఆయనే అయి ఉంటాడు. నువ్విక్కడే ఉండు నేను చూసి వస్తాను" అంటూ తలుపు తెరవటానికి వెళ్ళింది ప్రజ్ఞ.

తలుపు తెరవగానే తామనుకున్నట్లే ఎదురుగా సంగ్రామ్!

తన డిమాండ్స్‌కి ఒప్పుకొని తీసుకెళ్ళటానికి వచ్చారా' అన్న ప్రశ్నను ప్రజ్ఞ కళ్ళలో తేలికగా చదివాడు అతను.

"సారీ మేడమ్! తను చెప్పేవరకూ మాకెవ్వరికీ మేమిన్ని తప్పులు చేస్తున్నామని తెలియలేదు. మేమందరమూ తను కోరినట్లే ప్రవర్తిస్తాం. ఇదంతా మేమంతా చర్చించుకొని తీసుకున్న నిర్ణయం. నేను వెన్నెలని తీసుకువెళ్ళటానికి వచ్చాను" అన్నాడు.

ఏం తిట్లు తిడతాడో విందామని వచ్చిన వెన్నెల నిశ్చేష్టురాలైంది భర్తమాటలకు.

ఇంతలో ప్రజ్ఞ లోపలికి వచ్చి వెన్నెలను రమ్మని తీసుకువెళ్ళి అతనిచేతిలో పెడుతూ 'ఇక నుంచీ మీ ఆప్యాయతలో మా వెన్నెల మంచులా కరగాలి" అంది.

"తప్పకుండా" అన్న అతనితో బయలుదేరుతూ కృతజ్ఞతావర్షం కళ్ళలో కురిపించింది వెన్నెల.

వెళుతున్న ఆ జంటను తృప్తిగా చూస్తోంది ప్రజ్ఞ.